## నూకల నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన

**మాజీ మంత్రి, శ్రీమతి సత్యవతి రాథోడ్**



**నమస్తే భారత్ :-మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని. పురుషోత్త మాయగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి,మాజీ మంత్రి, ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,నూకల అభినవ్ రెడ్డి,కుడితి మహేందర్ రెడ్డి, నాగూర్ల వెంకటేశ్వర్లు, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, కొంపెల్లి శ్రీధర్ రెడ్డి,కాలం రవీందర్ రెడ్డి, అంబరీష,ఐలి నరహరి గౌడ్, బోడ శ్రీను, అల్లూరి కిషోర్ వర్మ,నెహ్రూ నాయక్,అఫ్జల్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కొంపెల్లి వేణుగోపాల్ రెడ్డి, రామగాని లింగమూర్తి తదితరులు పాల్గొన్నారుద

## కనకదుర్గమ్మ ను దర్శించుకున్న డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్



**నమస్తే భారత్ :-మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రసిద్ధ కనకదుర్గమ్మ దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు .వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన హెూమాలు, పూజల అనంతరం ఆలయ అర్చకులు.ఎమ్మెల్యేకి.పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. డాక్టర్ రామచంద్రనాయక్ ప్రాంత ప్రజల శాంతి, సుఖసంతోషాలు,అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,అమ్మవారి అనుగ్రహం ఈ ప్రాంతానికి సమృద్ధి, శాంతి తీసుకురావాలని కోరుకుంటున్నాను. ప్రాంత అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి గ్రామానికి చేరేలా కృషి చేస్తాను.అని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసంలో అవగాహన - స్వదేశీ బొమ్మలు, వంటకాలకు ప్రాధాన్యం








**నమస్తే భారత్ షాద్ నగర్ సెప్టెంబర్23:** రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం వెలిజర్ల సెక్టార్‌లోని పెల్లికుంట తండా అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ లో భాగంగా పోషణ మాసం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు, కిశోర బాలికలకు పోషకాహారం ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై అవగాహన కల్పించారు. అలాగే స్వదేశీ బొమ్మలు, వంటకాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ అవి పిల్లల ఆరోగ్యకరమైన అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ కే. సుజాత, ఆశావర్కర్ పి. శ్రీణిత, ఆయమ్మ పి. సువాలి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తల్లులు, కిశోర బాలికలు ఉత్సాహంగా పాల్గొని పోషణ మాసం కార్యక్రమాన్ని మరింత ప్రాముఖ్యం చేకూర్చారు.

## స్నేహ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు నూకల నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి.నివాళులర్పించిన

**గుడిపూడి నవీన్ రావు మాజీ ఎంపీ తాత మధు**
**మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్**



**నమస్తే భారత్ :-మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, పురుషోత్తమాయగూడెంలో, సీనియర్ నాయకులు స్నేహ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు నూకల నరేష్ రెడ్డి విగ్రహావిష్కరణకు విచ్చేసి పూలమాల వేసినివాళులర్పించిన, మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మాజీ ఎంపీ తాత మధు పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి వారి వెంట.సీనియర్ కాంట్రాక్టర్ రామడుగు అచ్యుత రావు మాజీ ఓడి ఎమ్మెస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న , బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు రాంబాబు రవీందర్ కాలం రవీందర్ రెడ్డి ముకేష్ ,దిగజర్ల శ్రీనివాస్ ,రెడ్యా, వెంకన్న, కృష్ణ, బద్రయ్య, రవి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు,

## జి.ఎస్.టీ సంస్కరణలో భాగంగా

**-బిజెపి ఓబీసీ మోర్చా**
**సోషల్ మీడియా కో కన్వీనర్ తోలుపునూరి రమేష్ గౌడ్**



**నమస్తే భారత్:-హైదరాబాద్ :** జి.ఎస్.టి.సంస్కరణ లో భాగంగా జి.ఎస్.టి స్లాబ్ లను తగ్గించి పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూ తనిస్తూ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నిర్ణయం తీసుకోవడానికి స్వాగతిస్తూ జి.ఎస్.టి సంస్కరణలను రోజున కొత్త జి.ఎస్.టి స్లాబ్లులు ఆచరణలోకి తీసుకు వస్తున్న సందర్భంగా నరేంద్ర మోడీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ కృతజ్ఞతతో.ఈరోజు ముషీరాబాద్ అసెంబ్లీఆధ్వర్యంలో ధన్యవాద్ మోడీ జి" పాదయాత్ర కార్యక్రమం చిక్కడపల్లి నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్ మీదుగా అశోక్ నగర్ చౌరస్తా వరకు జరిగింది.ధన్యవాద్ మోడీజీ పాదయాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిధులు పెద్దలు గౌరవనీయులు ముషీరాబాద్ ముద్దుబిడ్డ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్ పాల్గొన్నార.ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా బిజెపి అధ్యక్షులు భరత్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మి, మరియు బిజెపి ముక్య నాయకులు కార్పొరే టర్లు అధ్యక్షులు మరియు అన్ని మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందాలు,పేకాట,బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి

**రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: దుమ్ముగూడెం,బూర్గంపాడు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**





**భద్రాద్రి కొత్తగూడెం** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు దుమ్ముగూడెం మరియు బూర్గంపాడు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించారు.పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.నిత్యం ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.కోడిపందాలు, పేకాట,బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతీ ప్రదేశంలో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజలను భాగస్వాములను చేస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.గంజాయి వంటి మత్తు పదార్దాలను అక్రమంగా రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి సేవించే ప్రదేశాలను గుర్తించి,నిత్యం అట్టి ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.

# లంబాడల ను ఎస్టీ జాబితాలో చేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది

**1976 సంవత్సరంలో ఇందిరా గాంధీ లంబాడీలను చట్టబద్ధంగా ఎస్టీ జాబితాలో చేర్చారు**
**ఖబర్దార్ లంబాడి వ్యతిరేకులారా**
**మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జరుపుల విజయ్ నాయక్.**

**నమస్తే భారత్ :-మరిపెడ** :లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది ఆనాటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీది అని అన్నారు. మంగళవారం స్థానిక మరిపెడ మున్సిపా లిటీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జరుపుల విజయ్ నాయక్ మాట్లాడుతూ,1976 కి ముందు స్వతంత్ర భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం కాలేదు ఇది నిజాం పరిపాలన ఉండేది.ఆంధ్ర రాష్ట్రం 1956 సంవత్సరంలో మద్రాస్ నుంచి విడిపోయి తెలంగాణ హైదరాబాద్ ను కలుపుకొని ఆంధ్రప్రదేశ్ గా అవతరించబడింది అప్పుడు ఆంధ్ర లో ఉన్న లంబాడా సుగాలి బంజారా వీరు ఎస్టీలుగా పరిగణించారు. ఈ ఆధారంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఈ బంజారా లంబాడాలను శ్రీమతి సోనియా గాంధీ రాజ్యాంగబద్ధంగా 1976లో ఎస్టీ జాబితాలో చేర్చారు ఎందుకనగా ఈ లంబాడాలకు ఒకే రకమైన వేషధారణ ఆహార అలవాటులు లిపి లేకపోవడం ఒకే రకమైన భాష కలిగి ఉండడం వల్ల వీరిని ఎస్టీ జాబితాలో చేర్చు చేశారు. 1831 సంవత్సరంలో బ్రిటిష్ కాలంలో వీరిని క్రిమినల్ ట్రైబ్స్ గా గుర్తించబడ్డారు ట్రైబ్స్ అదే కాకుండా గోల్కొండ కోటలో ఇప్పటికీ బంజారా దర్వాజా మరియు హైదరాబాదులో బంజారాహిల్స్ బంజరులో ఎక్కువగా నివసించే ప్రాంతాన్ని ఇప్పుడు బంజారాహిల్స్ గా చెబుతున్నారు. ఇదే కాకుండా చిత్తూరు జిల్లా తిరుమల తిరుపతి దేవస్థానంలో హథిరాం బాబాజీ ఒక బంజారా బిడ్డ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సేవకుడిగా ఇప్పటికీ అతని మఠము అక్కడే కలదు. వీటికి సంబంధించిన ఇంకా మరెన్నో ఆధారాలు మేము మీకు చూపియగలము ఇవన్నీ తెలుసుకోకుండా కావాలనే మా లంబాడ బంజారా పైన అనైక్యంగా రాజకీయ లబ్ధి కోసం దూసిస్తున్న వారిని మా గత చరిత్ర తెలుసుకోవాలని ఇతవు పలుకుతున్న. గిరిజన బిడ్డలమైన మేము.అన్నదమ్ములాగా జీవిస్తున్న తరుణంలో రాజకీయ లబ్ధి కోసం స్వయం బాబురావు తేల్లం వెంకటరావు గిరిజన తెగల మధ్య గొడవ పెట్టడం తీవ్రంగా ఖండిస్తున్నాను. డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రాంచందర్ నాయక్ గిరిజనుల పట్ల ఎనలేని సేవలు గత 10 సంవత్సరాల నుంచి చేస్తున్నారు. అదే డోర్నకల్ ప్రజలు అంటే మా నాయకుడికి ఎనలేని ప్రేమ మాకు ఎప్పుడు సమస్య వచ్చినా నేనున్నాను అని ప్రజల మధ్యకు వచ్చి సమస్యని వెంటనే పరిష్కరించి మా వెంట ఉండి నడిచే నాయకుడి పైన కావాలనే కుట్రపూరితంగా బంజారా జాతి సంఘాల విద్యార్థి నాయకులు కొంతమంది నాయకులు వారి స్వార్థం కోసం వాళ్ల మోచేతు నీళ్లను తాగి మా నాయకుడి పైన ఆధారాలు లేని నిందలను మోపుతున్నారు.కొంతమంది లంబాడీలపై లంబాడీలను ఆసరాగా చేసుకుని లంబాడ కుల జాతి సంఘాలు పెట్టుకుని ఈరోజు ఈ క్లిష్టమైన పరిస్థితిలో లంబాడీలు అందరూ ఏకతాటిపై నడవాల్సిన రోజున ఎవరి రాజకీయ లబ్ధి కోసం వారు లంబాడీల నాయకులను విమర్శించడం సబబు కాదని అలాంటి వారిని లంబాడీలు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉన్నదని హెచ్చరించారు. ఈ తరుణంలో డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ లంబాడీలకు అన్యాయం జరగవద్దని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా ఉన్న బంజారా జాతి మేధావులు, మరియు అన్ని పార్టీల బంజారా ఎమ్మెల్యేలు, ఎంపీలను అందరినీ కలుపుకొని గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్ , తెలంగాణ ముఖ్యమంత్రి శ రేవంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇలాంటి నాయకుని పట్టుకొని హైదరాబాదులో ఇంద్ర పార్క్ వద్ద బంజారాల ఆత్మీయ సభలో భాగంగా మన బంజారా జాతి బిడ్డలు అందరూ కలిసి మన జాతి కోసం పోరాటం చేస్తున్న తరుణంలో కొందరు బంజారా జాతి కుల సంఘాల నాయకులు మన బంజారా ముద్దుబిడ్డ 15 సంవత్సరాలు తన డాక్టర్ వృత్తిని పక్కనపెట్టి ప్రజా సంక్షేమమే తన సంక్షేమం గా భావించిన అనునిత్యం గిరిజనుల హక్కుల పోరాటాలకై పాటుపడుతున్న మన అందరివాడు తెలంగాణ డిప్యూటీ స్పీకర్ ప్రభుత్వ విప్



డోర్నకల్స్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ జాతి ద్రోహి కాదు మన బంజారా జాతి మిత్రుడు.ఇదే కాకుండా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కానుంచి తెలంగాణలో ఉన్న బంజారా సుగాలి లంబాడాలకు ఆర్ అండ్ బి ఈఎంసి గా మోహన్ నాయక్ సార్,ఒక ఉమెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ గా సూర్య ధనంజయ్ ,తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషనర్ సభ్యులుగా లక్ష్మీ రాథోడ్ , రిటైర్డ్ ఐఏఎస్ శరత్ సార్ ని రెడ్డికో చైర్మన్గా, మరి ఎన్నో ఉత్తమ పదవుల్లో మన బంజారా బిడ్డల్ని జాతిని గౌరవించి గుర్తించి ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు మన ప్రియతమ నాయకుడు రామచంద్రు నాయక్ ఆధ్వర్యంలో ఈ అన్ని చెయ్యగలిగామని మిమ్మల్ని తెలియపరుస్తున్నాను. అదేవిధంగా ఈ ఐదు సంవత్సరాలు కాదు ఇంకా 20 సంవత్సరాలు డోర్నకల్ స్థానిక ఎమ్మెల్యే ఇక్కడే చేస్తారు అనీ మిమ్మల్ని తెలియపరుస్తున్నాను. అలాంటిది వారిపై అనుచిత వాక్యాలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరిస్తున్న. కొందరు గిరిజన సంఘాల కుల నాయకులు వారు చేసిన అనుచిత వాక్యాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

## బెజవాడ ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు





**చర్ల, సెప్టెంబర్ 23,నమస్తే భారత్ న్యూస్ ప్రతినిధి:**చర్ల మండలంలోని ఆర్ కొత్తగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ ప్రసాద్ హార్ట్ స్ట్రోక్ రావడంతో చనిపోవడం జరిగింది. విషయం తెలుసు కున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు మంగళ వారం నాడు వారి ఇంటికి వెళ్ళి వారి చిత్రపటానికి నివాళులు అర్పించి తదనంతరం వారి కుటుంబసభ్యులను ఓదార్చి ఆ కుటుంబానికి వ్యక్తిగతంగా తాను మరియు పార్టీ అండగా వుంటుందని,అధైర్య పడకుండా వుండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కన్వీనర్ దొడ్డి తాతారావు,కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్, సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, డివిజన్ యువజన నాయకులు కాకి అనిల్,ఎస్టీ సెల్ అధ్యక్షులు తుర్రం రవి, కార్యదర్శి కారం కన్నారావు, బీసీ సెల్ కార్యదర్శి గణేష్, మండల సీనియర్ నాయకులు గొర్ల రాజబాబు, ఏనుటి జనార్ధన్ శేషు,గన్డోజు నాగరాజు, తడికల బుల్లెబాయి, గోర్స పవన్, సంతపురి సతీష్, మునిగెల సాంబ, సయ్యద్ సాదిక్,లంక సాగర్, కేప శ్రీకాంత్, వంకాయల సుధీర్,వినోద్, అలవల కృష్ణ,భద్రం, ముత్యాల కిరణ్,గాడంశెట్టి కిషోర్, కుక్కడపు సాయి మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## స్వర్గీయ నూకల నరేష్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం

**మాజీ ఎంపీ ఆర్ రామసహాయ సురేందర్ రెడ్డి**
**ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్**



**నమస్తే భారత్ :-మరిపెడ** :మహబూబాద్ జిల్లా, మరిపెడ మండలం, పురుషోత్తమగూడెం ఏరువాక వ్యవసాయ భూమిలో, స్వర్గీయ నరేష్ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భం లో ఈ విగ్రహం ఏర్పాటు చేయబడింది. కార్యక్రమంలో స్నేహ యూత్ మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్, మాజీ ఎంపీ రామసహాయం సురేంద్రరెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పాల్గొన్నారు.ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ, స్వర్గీయ నూకల నరేష్ రెడ్డి ప్రజాసేవకు తన జీవితాన్ని అర్పించారని పేర్కొన్నారు.యువతలో సేవాభావాన్ని పెంపొందించడం, రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టడం ఆయన ప్రధాన లక్ష్యాలు. ఆయన చేసిన ప్రతి పని గ్రామీణ అభివృద్ధికి, సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండేది. ఈ విగ్రహం కేవలం శిల్పం మాత్రమే కాదు, ఆయన జీవితం, పోరాటం మరియు ప్రజల పట్ల అపారమైన ప్రేమకు ప్రతీక. కార్యక్రమంలో స్నేహ యూత్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు, యువత మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలసి స్వర్గీయ నూకల నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# అంబేద్కర్ పూలే మహాజన సంఘం పర్యవేక్షణలో సేవా స్ఫూర్తి

**నమస్తే భారత్ :-మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో స్వస్త నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించబడింది.ఈ శిబిరంలో అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న పర్యవేక్షణలో, అంబేద్కర్ పూలే మహాజన సంఘం మరిపెడ మండల సభ్యులు గంగుల వెంకటేష్ రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో ఎస్వీఎస్ ఆచార్యులు హెల్త్ సూపర్వైజర్ డి వీరయ్య హెల్త్ అసిస్టెంట్ జి నర్సయ్య హెల్త్ అసిస్టెంట్,.ఆశ వర్కర్ లలిత, అంబేద్కర్ పూలే మహాజన సంఘం సభ్యులు చింత దిలీప్, తప్పెట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.



